సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,22 ఏప్రిల్ 2024
1


# నేటి పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతం చేద్దాం

## -నియోజకవర్గ ఉమ్మడి ఇన్చార్జిల పిలుపు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తాడేపల్లిగూడెం పర్యటనను విజయవంతం చేయాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెంలోని టిడిపి కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇన్చార్జిలిద్దరూ మాట్లాడారు. తాడేపల్లిగూడెం జీవి మాల్ సెంటర్లో సోమవారం సాయంత్రం ఐదు గంటలకు పవన్ బహిరంగ సభ ఉంటుందని దీనికి నియోజకవర్గ నలుమూలల నుండి జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి రావాలని కోరారు. ప్రజల పక్షాన, రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి నాయకుడు చేస్తున్న ధర్మ యుద్ధానికి ప్రజలందరూ మద్దతు ప్రకటించాలన్నారు. అవినీతి వైయస్సార్ పార్టీని కూకటి వేళ్లతో పెకలించాలంటే ప్రజలందరూ తలో చేయి వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కులాల కోసం పార్టీ పెట్టలేదు లిజగన్,సజ్జల నోరు అదుపులో పెట్టుకోవాలి

**-చిరంజీవిని విమర్శిస్తే ఊరుకునేది లేదు**

**-నేను అందరి అభిమానంతో స్టార్ హీరో అయ్యాను**

**-ఎన్డీఏ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాల కొనసాగింపు**

**-పోలవరం, వశిష్ట వారధి పూర్తి చేస్తాం**

**-నర్సాపురం బహిరంగ సభలో పవన్ కళ్యాణ్**






**నరసాపురం,మేజర్ న్యూస్ :** ఒక కులం ప్రాతిపదికగా తాను హీరోగా ఎదగలేదని, అన్ని కులాలు, అన్ని మతాలు ఆదరిస్తేనే స్టార్ హీరో అయ్యానని జనసేన అధ్యక్షుడుపవన్ కళ్యాణ్ అన్నారు.ఆదివారం రాత్రిస్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, చిరంజీవిని విమర్శిస్తే సహించేది లేదని పవన్ కళ్యాణ్ అన్నారు. తాము అధికారంలోకి రాగానే పోలవరం పూర్తి చేస్తామని, యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. సింహం సింగిల్ గా వస్తుంది అని చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు వారి మోహాలు ఎప్పుడైనా అద్దంలో చూసుకున్నారా అని అన్నారు. పందుల గుంపులా వచ్చి ప్రతిపక్షాలపై విమర్శలు చేయటమే కానీ అభివృద్ధి చేయడం చేతకాదు అన్నారు. జగన్ లాగా నాపై కేసులు లేవని స్వచ్ఛందంగా తన అన్న చిరంజీవి సహకారంతో ఎదిగానన్నారు.అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు రెట్టింపు చేస్తామని, ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్లు అమలు చేస్తామన్నారు. పవన్ కళ్యాణ్అనారోగ్యం కారణంగా ప్రతి మీటింగ్ లో మాట్లాడినట్లు బి గ్గరగా అరవకపోయినప్పటికీ, అధికార వైసిపి పై ఘాటు విమర్శలు చేశారు. పందికొక్కుల్లా ఈ రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని, ఇక చాలు మీరు వెళ్ళండి అంటూ ప్రజల హెచ్చరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తుకు మేము భరోసా ఇస్తున్నామని, ప్రధానమంత్రి మోడీ, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో కలిసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. నేను రాజ్యాంగాన్ని నమ్మినవాడిని, ఆక్రోశిస్తే మీరు తట్టుకోలేరని అధికార పార్టీని హెచ్చరించారు. పదేపదే మాపై విమర్శలు చేసే మీరు మీ చరిత్రలు వెనక్కి తిరిగి చూసుకోండి అంటూ హెచ్చరికలు జారీ చేశారు. నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఒక కులం పై కత్తి కట్టారని, వశిష్ట వారధి నిర్మించకపోతే ఓట్లు అడగనని చెప్పిన ప్రసాదరాజు ఈ ఎన్నికల్లో ఓట్లు ఎలా అభ్యర్థిస్తున్నారని పవన్ అన్నారు.జగన్ కు ఓట్లు కావాలి కానీ, కాపు అభివృద్ధి అవసరం లేదన్నారు. ప్రతి చేతికి పని కల్పిస్తాం, ప్రతి చేనుకు నీరు అందిస్తామని పవన్ కళ్యాణ్ అన్నారు. అన్నా క్యాంటీన్లవలె డొక్కా సీతమ్మ క్యాంటీన్ లు కొనసాగిస్తామని, ఏడాదికి మూడు గ్యాస్ బండ్లు ఉచితముగా అందిస్తామన్నారు. ఒక ఓటు గ్లాసు గుర్తుకు, మరొక ఓటు కమలానికి వెయ్యాలని అన్నారు.పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నంతసేపు అభిమానులు జేజేలు పలుకారు. మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో హెలికాప్టర్ దిగి మొగల్తూరు రోడ్డు మీదగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ముందుగా నర్సాపురం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మాట్లాడారు. బిజెపి ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ వర్మ, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, చాగంటి మురళీకృష్ణ, పొత్తూరి రామరాజు తదితరులు మాట్లాడారు.

# జగన్ సంక్షేమ పాలన చూసి మమ్మల్ని గెలిపించండి

## -మండుటెండను సైతం లెక్కచేయకుండా పర్యటిస్తున్న మంత్రి కొట్టు,ఈలి,వడ్డీ



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** డిప్యూటీ సీఎం, కొట్టు సత్యనారాయణ ఆదివారం మండుటెండలో ప్రచార రథంపై గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కె ఎస్ ఎన్ కాలనీ నుంచి ప్రారంభమైన ప్రచారం మెట్ట ఉప్పరగూడెం తో ముగిసింది. కేఎస్ఎన్ కాలనీ, కొండ్రుప్రోలు, ఎల్.అగ్రహారం, పుల్లయ్యగూడెం,అప్పారావుపేట, వెంకట్రావు పాలెం, గొల్లగూడెం, మోదుగ గుంట, మెట్ట ఉప్పరగూడెం గ్రామాలలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి కొట్టు తో పాటు మాజీ ఎమ్మెల్యే ఈలి నాని, అప్పడ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు ఎన్నికల ప్రచార రథం పై నిలబడి%శ్రీ% గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి అంటూ జరిగిందంటే అది తన హయాంలోనే జరిగిందన్నారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు కొండ్రుప్రోలు మెట్ట మీద నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించి కెఎస్ఎన్ కాలనీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, ఏర్పాటు చేసా. భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొండ్రుప్రోలు, ఎల్ అగ్రహారం గ్రామాలలో తన హయాంలోనే రోడ్లు నిర్మించామన్నారు. ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తూ పట్టణాన్ని ఆనుకుని లక్షలాది రూపాయలు విలువైన జగనన్న ఇంటి స్థలాలను ఇవ్వడం జరిగిందన్నారు. పుల్లయ్యగూడెం గ్రామానికి నాలుగు వైపులా రహదారి సౌకర్యం కల్పించింది తానేనని మంత్రి కొట్టు గుర్తు చేశారు. మీ అందరి సంక్షేమం కోసం సీఎం జగన్ 130 సార్లు బటన్ నొక్కారని మే 13 వ తేదీన జరిగే పోలింగ్ లో మీరంతా జగన్ కోసం రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా తనను, నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే ఈలి నాని మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం మళ్ళీ రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పడ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి, శాంతి భద్రతల కోసం కొట్టును గెలిపించాలని కోరారు. జగనన్న సంక్షేమ పాలనకు అందరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కొట్టు ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా కొట్టు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టారు. ఈ ప్రచారంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పొనుకుమాటి శేషలత, మండల పార్టీ ప్రెసిడెంట్ జడ్డు హరిబాబు, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్నా జనార్ధన్ రావు, గౌడ సంఘం నాయకులు కారింకి వీర్రాజు, వీరమల్లు సుబ్రహ్మణ్యం, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం మన ప్రధాన కర్తవ్యం

## -జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఎన్నికల పర్వం దేశానికి గర్వం అని,ఈదృష్ట్యా సాధారణ ఎన్నికల్లో ఓటువేసే అవకాశాన్ని ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ కోరారు. రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్యంలో ఇది ప్రధాన కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం మనకు పౌరులుగా అనేక హక్కులు ఇచ్చిందన్నారు. అయితే అది మనలో ప్రతిఒక్కరూ తమ విధిని నిర్వర్తించాలని కూడా ఆశిస్తుందన్నారు. మనగొప్ప మాతృభూమి పౌరులుగా బాధ్యతాయుతంగా ఓటువేయడానికి ఈ అవకాశాన్ని ఏ ఒక్కరూ వదులుకోకుండా అర్హులైన ఓటర్లందరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో మే, 13వతేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2019 ఎన్నికల కన్నా 2024 ఎన్నికల్లో ఓటింగ్ శాతం మరింత పెరగాలని ఆయన ఆకాంక్షించారు.

# ఒడిశాలో జాతీయ సమైక్యతా శిబిరంలో పాల్గొన్న ఎస్వికెపి ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి



**పెనుగొండ,మేజర్ న్యూస్:** యువతరం అంతా భారతదేశం యొక్క సమైక్యతను ప్రపంచ దేశాలలో చాటి చెప్పాలని అందుకే ఈ జాతీయ సమైక్యత శిబిరాలు భారతదేశ వ్యాప్తంగా ఏర్పాటు చేయటం జరుగుతుందని నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి కె.పద్మరాజు తెలియజేశారు.నన్నయ విశ్వవిద్యాలయం జాతీయ సేవ పథకం విభాగం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఫకీర్ మోహన్ యూనివర్సిటీ ఒడిశా ఏర్పాటు చేసిన ప్రత్యేక జాతీయ సమైక్యతా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు అందరితో సమావేశమై ఆయన ప్రసంగించారు.విద్యార్థిని విద్యార్థులు వార్లోఉన్న ప్రతిభా నైపుణ్యాలు వెలికి తీయడానికి, మరియు విద్యార్థులలో సేవాదృక్పదాన్ని నెలకొల్పడానికి జాతీయ సేవా పథకం మరియు భారతీయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ విభాగం ఎంతో కృషి చేస్తుందని ఈ విభాగంలో ఉన్న అన్ని వనరులను యువతరం ఉపయోగించుకుని యువతరంలో ఉన్న ప్రతిభా నైపుణ్యాలను అనేక రాష్ట్రాలలో దేశాలలో ప్రదర్శించి దేశ సంస్కృతిని,సంప్రదాయాలను,సేవాతత్పరత చాటాలని కోరారు. భారత దేశంలో ఉన్న అనేక రాష్ట్రాలు అనేక ప్రాంతాలు అనేక భాషలు వేరైనా ప్రజలు ఒకే రాజ్యాంగం ఒకే చట్టం పట్ల గౌరవం కలిగి ఉంటారని దానిని యువతరం అర్థం చేసుకుని భారతదేశం యొక్క సామ్యవాద విలువలను కాపాడాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఎస్వికెపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవివి అప్పారావు జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి కె.ప్రశాంత్ కుమార్ ను అభినందించారు. ఇలాంటి జాతీయ శిబిరాలలో ఇంకా ఎన్నో పాల్గొనాలని కళాశాలకు, తల్లిదండ్రులకు ,దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.కళాశాల పాలకవర్గ అధ్యక్షులు పితాని సూర్యనారాయణ సెక్రెటరీ కరస్పాండెంట్ డాక్టర్ కె .రామచంద్రరాజు, కోశాధికారి ఉదయకుమార్ మరియు గవర్నింగ్ సభ్యులు ఎన్.ఎస్.ఎస్ అధికారులు ప్రశాంత్ కుమార్ ను అభినందించారు.

# చంద్రబాబును మళ్లీ సీఎంను చేయాలి

## -కొత్త ఈదరలో కూటమి ఆత్మీయ సమావేశంలో పుట్టా మహేష్, పార్ధసారథి




**ఆగిరిపల్లి,మేజర్న్యూస్:** మండల పరిధి కొత్త ఈదర గ్రామంలో శనివారం తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్,నూజివీడు నియోజకవర్గ మిత్ర పక్షాల కూటమి అభ్యర్థి కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఎన్డీయే కూటమితో మాత్రమే తెలిపారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే సమయానికి,ప్రపంచవ్యాప్తంగా రాష్ట్రానికి ఒక గుర్తింపు ఉండేదని అభివృద్ధికి చిరునామాగా, సంక్షేమానికి నిర్వచనంలా,రాష్ట్రంలో పాలన సాగేదని,కానీ గత ఐదేళ్ల పాలనంత దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు,ఆకృత్యాలు తప్ప ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పించకుండా, బటన్ నొక్కడే ప్రభుత్వ కర్తవ్యం అనేలా వ్యవహరించే మూరు?డు ముఖ్యమంత్రిగా ఉండటం, మన రాష్ట్ర ప్రజలు దౌర్భాగ్యం అన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, యువత జీవితాల కోసం చంద్రబాబు ఆలోచిస్తుంటే, జగన్ రెడ్డి మాత్రం యువతను తన అడుగులకు మడుగులోత్తేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని,ఇలాంటి దగాకోరు పాలకులు ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం అని అన్నారు. యువత జీవితాలను చిత్తు చేసి అయినా, తన ఆస్తులు పెంచుకోవాలనుకునే జగన్ రెడ్డి లాంటి నాయకుల్ని రాష్ట్రం నుండి తరిమెందుకు ప్రజలంతా ఏకం కావాలన్నారు.సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమం, సాధికారత అందించడంతోపాటు సంపద, సృష్టి, చంద్రబాబు లక్ష్యం. ప్రజల ఆస్తులు తాకట్టుపెట్టే దుర్మార్గ పాలనను అంతమొందిం చేందుకు ప్రతి ఒక్కరూ కార్యసిద్ధు లై పనిచేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య,జిల్లా, మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో హింసకు తావు లేకుండా చూడాలి



**భీమవరం, మేజర్ న్యూస్:** ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు, ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా విజిలెన్స్ బృందాలు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికలకు వివిధ శాఖలతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ బృందాలు ఒకే టీంగా, టీం స్పిరిట్ తో పనిచేసి ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా విజిలెన్స్ బృందాలు అప్రమత్తంగా వ్యవహరించి మద్యం, గంజాయి వంటి మాదకద్రవ్యాలను నియంత్రించాలని, అక్రమ రవాణా అరికట్టాలని సూచించారు. పోలింగ్కు 48 గంటల ముందు డ్రై డే పటిష్టవంతంగా అమలు చేయాలని అన్నారు. ఎస్ఈ.బి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నిష్పక్షపాతంగా సీజ్ చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అందుబాటులో గల పోలీస్ దళాలు, ఇంకా అవసరమైన పోలీస్ ఫోర్స్ సేవలను వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు గుర్తించిన రూట్లు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, షాడో టీమ్స్ ను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం, మాదక ద్రవ్యాలను అరికట్టుటకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నేషనల్ డేటా బేస్ ఫర్ ఆర్మోడ్ లైసెన్స్ అనుసరించి జిల్లాలో లైసెన్సుడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకుని, చట్టబద్ధం కాని ఆయుధాలు లేకుండా నియంత్రించుటకు తగిన చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఎన్నికలలో హింసాత్మక సంఘటనలకు తావు లేకుండా రౌడీ షీటర్ లను నిష్పక్షపాతంగా బైండోవర్ చేయడంతో పాటు నిబంధనల మేరకు వారి నుండి నిర్దేశించిన మొత్తానికి సెక్యూరిటీ బాండ్ తీసుకోవడానికి ఆదేశించినట్లు తెలిపారు. ఎక్కడా రీ పోలింగ్ కు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎఫ్.ఎస్.టి,, ఎస్.ఎస్.టి బృందాల వాహనాలకు జిపిఎస్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందాల పనితీరును ఎప్పటికప్పుడు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సి విజిల్ ద్వారా గాని, ఇతర విధాలలో ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించడంతో పాటు, ముఖ్యంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# శ్రీ సూర్యలో ఐఐటి జేఈఈ - నీట్ అకాడమీ అవగాహన సదస్సు




**నరసాపురం,మేజర్ న్యూస్ :** శ్రీ సూర్య విద్యా సంస్థలు ప్రతిష్టాత్మకంగా ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభిస్తున్న శ్రీ సూర్య ఐఐటీ/జెఈఈ – నీట్ అకాడమీ అవగాహన సదస్సు ఆదివారం శ్రీ సూర్య విద్యా సంస్థల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సదస్సులో ప్రముఖ సైకాలజిస్ట్ అండ్ ఈటీవీ ఫేమ్ ఎమ్. జానకిరామ్, ప్రముఖ న్యాయవాది పి. స్మిత మాట్లాడుతూ నేటితరం విద్యార్థుల భవిష్యత్తు ఐఐటి /జెఈఈ – నీట్ తో ముడిపడి ఉందని, సాధారణ పాఠశాల విద్యతోపాటు ఆబ్జెక్టివ్ ను కూడా సమానంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, అప్పుడే విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకుని ఉన్నతంగా రాణించగలరని అభిప్రాయం వ్యక్తం చేశారు.శ్రీ సూర్య విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ మాట్లాడుతూ' విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే పాఠశాల విద్య చాలా బలంగా ఉండాలని,హై స్కూల్ స్థాయిలోనే విద్యార్థులకు ఐఐటి/ జెఈఈ – నీట్ లపై ఫౌండేషన్ ఉన్నట్లయితే, కళాశాల స్థాయికి వచ్చేసరికి ఎలాంటి పోటీ పరీక్ష నైనా తట్టుకుని నిలబడగలిగే సామర్థ్యం వస్తుందని' అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 670 మంది 8,9,10 తరగతుల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ"ఈ తరహా అవగాహన సదస్సుల వలన తమ పిల్లలు ఏ రంగంలో ఆసక్తి చూపుతున్నారో తెలుసుకునే వీలుంటుందని,ఆ దిశగా చదివించేందుకు అవగాహన కలుగుతుందని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలతో పాటు,సూర్య ఐఐటీ/జెఈఈ – నీట్ అకాడమీ అకడమిక్ అడ్వైజర్స్ బి. రామచంద్ర రెడ్డి ,డా " ఏ ఆర్ ఎస్. కుమార్,డా ' కె.జానకి రామ్,డా"ఫాజల్ ఎం శ్రీనివాస్, కె.వంశీ కిరణ్,ఎ.శివాజీ,పి.పుల్లారావు,అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల సంక్షేమానికి జగన్ కృషి

## -మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని,మంత్రి కారుమూరి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ముస్లిం మైనారిటీ మహిళల సంక్షేమం, అభివృద్ధి, రక్షణకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని మాజీ ఉప ముఖ్య మంత్రి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరారు. ఎమ్.ఎల్.ఏ. క్యాంప్ కార్యాలయంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుల్తానా ఆధ్వర్యంలో బీడి కాలనీ కి చెందిన పలువురు తెలుగుదేశం కు చెందిన పలువురు ముస్లిం మహిళలు వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో మంత్రి, తణుకు ఎమ్ఎల్ఏ. అభ్యర్థి కారుమూరి నాగేశ్వరావు, కోఅప్షన్ మెంబర్ ఎస్.ఎమ్.ఆర్. పెదబాబు,ఎస్.కే.సురియా బేగం,వహీదా,ఎస్.కే.ఆసిమ్, నగేనా,షబీనా,ఎస్.కే.బడే సాహెబ్, రిజర్వాన్, మంచెం మైబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సూర్యలో ఐ ఐ టి జే ఈ ఈ – నీట్ అకాడమీ అవగాహన సదస్సు

# విలీన పంచాయితీల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాలను గద్దె దింపాలి

## -ఇండియా కూటమి బలపరిచిన సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఇండియా కూటమి బలపరి చిన ఏలూరు అసెంబ్లీ సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు సత్రంపాడు 21,22 డివిజన్ల పరిధిలో ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో అమలు కాని అనేక వాగ్దానాలను చేసి ప్రజలను మభ్యపెట్టి వారి ఓట్లను పొంది అధికారం చేపట్టిన తర్వాత ప్రజా సమస్యలను పరిష్కారం చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పళ్లెం కిషోర్, సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,తెర్లాపు శ్రీను,కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్న బాబు, గొర్లి స్వాతి,నాగం అచ్యుత్, కొండేటి రాంబాబు, రెడ్డి శ్రీనివాస్ డాంగే, చింతల దాలినాయుడు, చింతల శంకర్, సబ్బాని భాస్కర్, డబ్బాల కాళి దాసు, బాబు, వానపల్లి నాగరాజు, గోపి,కడుపు కన్నయ్య,మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మన్నవ యామిని, సిపిఎం నాయకులు కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు రాయల సతీష్ ప్రసాద్, చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# 23న జరిగే బడేటి చంటి నామినేషన్ కు తరలి రావాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** తెదేపా నాయకులు ఏలూరు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) టిడిపి .బిజెపి,జనసేన బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి 23వ తేదీ మంగళవారం జరగబోయే నామినేషన్ కు తరలిరావాలనిపిలుపునిచ్చారు.టిడిపి సీనియర్ నాయకులు,మహిళా నాయకులు బడేటి చంటన్న యూత్, జనసేన నాయకులు,వీర మహిళలు అందర్నీ. ఆహ్వానిస్తున్నా మని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జాలా బాలాజీ కోరారు.ఆయన వెంట చలపతి, వెంకటరమణ,యు రూపేష్.సిరిశెట్టినారాయణ ప్రసాద్,నాగు,పట్నాల మోహన్,దొడ్డిగర్ల సుభా మల్లిక్,కోసూరి మహేష్ పాల్గొన్నారు.

## ఉండి టిడిపి సమావేశంలో ఎంపీ రఘురామ,ఎమ్మెల్యే రామరాజు

-టిడిపి విజయానికి కలిసి కృషి చేయాలని తీర్మానం





**కాళ్ల,మేజర్ న్యూస్ :** ఉండి నియోజకవర్గం, కాళ్ళ మండలం, జక్కరం గ్రామంలో జరిగిన బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల కార్యకర్తల "ఆత్మీయ సమావేశం" లో నరసాపురం ఎంపీ, జనసేన, బీజేపీ బలపరచిన ఉండి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామకృష్ణ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉండి ఎమ్మెల్యే, నరసాపురం జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీనూతన అధ్యక్షులు మంతెన రామ రాజు,ఉండి జననసేన పార్టీ ఇంచార్జి జుత్తిగ నాగరాజు, జనసేన పిఎసి సభ్యులు కనకరాజు సూరి, సీనియర్ నాయకులు ముత్యాల రత్నం, పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మంతెన రామరాజు,ఎంపీ, ప్రస్తుత ఉండి అసెంబ్లీ అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు ఎంతో ఆప్యాయంగా మాట్లాడుకోవడం గమనార్హం.

## ఆకివీడు మండలంలో స్వతంత్ర అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే శివ ప్రచారం



**ఆకివీడు,మేజర్న్యూస్:** ఉండి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు ఆకువీడులోని పలు వార్డులలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ప్రజలకు తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఎన్నికల గుర్తు వచ్చిన వెంటనే తనగుర్తు తెలియజేస్తానని వివరిస్తున్నారు. తనకు మంచి మెజార్టీతో గెలుపుని ఇవ్వాలని ప్రజలను కోరారు. స్థానికుల నుండి శివకు విశేష ఆదరణ లభించింది. ఆయన వెంట పెద్ద సంఖ్యలో మహిళలు,యువత,నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రచారం అనంతరం పల్లె నిద్రలో భాగంగా ఆకివీడు గ్రామం నందు బస చేశారు.

# రఘురామకు ఉండి







-చంద్రబాబు నుండి బి ఫారం అందుకున్న ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు

-ఎమ్మెల్యే రామరాజు కు టిడిపి అధ్యక్ష పదవి

-దెందులూరు పై కొనసాగుతున్న సస్పెన్స్

-గారపాటి చౌదరి వైపే బిజెపి మొగ్గు?

-నేడు నామినేషన్ కు సిద్ధమవుతున్న చింతమనేని

**ఏలూరు,సూర్య బ్యూరో:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రాజకీయం రసవత్తరంగా మారింది. ఎట్టకేలకు ఉండి అసెంబ్లీ నియోజకవర్గ సమస్యను పరిష్కరించింది టిడిపి అధిష్టానం. ప్రస్తుత నర్సాపురం ఎంపీ కనుమూరి రఘురామకృష్ణం రాజుకు ఉండి అసెంబ్లీ సీటు ఖరారు చేస్తూ బీఫారం కూడా పార్టీ అధినేత చంద్రబాబు అందించారు. ఈ ప్రస్తుత ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజుకు పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం పార్లమెంటు టిడిపి అధ్యక్ష పదవి ఇస్తూ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నా యుడు ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ కు, అదేవిధంగా ఏలూరు అభ్యర్థి బడేటి చంటి, చింతలపూడి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్,నూజివీడు ఎ ం ఎ ల్ ఏ అభ్యర్థి కొలుసు పార్థసారథి బి ఫారం అందుకున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు చేతులు మీదగా తెలుగుదేశం బీఫార్మ్ల అందుకున్న తణుకు అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ , ఆచంట అభ్యర్థి పితాని సత్యనారాయణ , పాలకొల్లు అభ్యర్థి నిమ్మల రామానాయుడు బి ఫారం అందుకున్నారు. కాగా దెందులూరు సీటుపై సస్పెన్స్ ఇంకా కొనసాగుతోంది. మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు టిడిపి అధిష్టానం బీఫారం అందజేయలేదు. ఈ సీటుపై ఇంకా అస్పష్టత కొనసాగుతుండగా , చింతమనేని మాత్రం ఈ నెల 22వ తేదీ సోమవారం నామినేషన్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దెందులూరు నియోజకవర్గం నుండి ప్రజలు తరలిరావాలని కోరారు. అయితే ఈ సీటు బిజెపికి, ఆ పార్టీ నేత గారపాటి చౌదరికి ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. సోమవారం ఈ సీటు పై స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. నరసాపురం టిడిపి పార్లమెంట్ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మిని పార్టీ పొలిట్ బ్యూరోలోకి తీసుకున్నారు. ఈ విధంగా టిడిపి బీఫారముల కార్యక్రమం దెందులూరు సీటు మినహా పూర్తయింది.

## ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్, ఎమ్మెల్యే అభ్యర్థి బడేటి చంటిని గెలిపించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక 5 వ డివిజన్ మారుతి నగర్ లో ఇంటింటికి తిరిగి నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని,2ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి పుట్ట మహేష్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ని గెలిపించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు కోరారు. ఈ సందర్భంగా యువతకు భవిష్యత్తు కావాలన్నా, రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలన్నా అమరావతి,పోలవరం పూర్తయి రాష్ట్రానికి ప్రశాంత పాలన కావాలంటే చంద్రబాబునాయుడు ని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని దాసరి ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా వాణిజ్య విభాగం నాయకులు పరసా రాంబాబు, కంపా విటల్, మాఊరి గంగాధర్ రావు, ప్రసాద్, ఎస్ ప్రభాకర్ రావు, పరస ప్రసాద్,రవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు

జగనన్నకు అండగా నిలవాలి: ఆళ్ల నాని



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఎస్.సి.,ఎస్.టీ.,బి.సి. మైనారిటీ లకు సంక్షేమం అభివృద్ధి జరగాలంటే జగనన్న కు అండగా నిలిచి ఎమ్. పి. ఎమ్. ఎల్. ఏ. అభ్యర్థులను అధిక మెజారిటీ తో గెలిపించాలని మాజీ ఉప ముఖ్య మంత్రి ఆళ్ల నాని కోరారు. ఆదివారం 29 డివిజన్ కార్పొరేటర్ ఉచ్చు సుజిత సన్నీ ఆధ్వర్యంలో కుమ్మరిరేవు దుర్గమ్మ గుడి వద్ద ఎన్నికల ప్రచార యాత్ర జరిగింది.ఈ సందర్భంగా ఆళ్ల నాని ఇంటింటికి తిరిగి చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మ వద్దని, పేదల సంక్షేమం దూరం చేసే కూటమి కుట్రలు ప్రజలకు గమనించి, ఎమ్. పి. ఎమ్. ఎల్. ఏ. అభ్యర్థుల ను గెలిపించేందుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో కో అప్షన్ మెంబర్లు ఎస్. ఎమ్. ఆర్. పెదబాబు, జాన్ గుర్నాద్, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఏ. ఎమ్. సి. చైర్మన్ నెరుసు చిరంజీవి, మాజీ చైర్మన్ మంచెం మైబాబు, డిప్యూటీ మేయర్లు ఎన్. సుధీర్ బాబు, గుడిదేశీ శ్రీనివాస్, కిలాడీ దుర్గారావు, పొలిమేర హరికృష్ణ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## తూర్పు తాళ్లులో ముదునూరి ప్రచారం



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మీ అందరి సహకారంతో నరసాపురం నియోజకవర్గాన్ని గత మూడు సంవత్సరాలు అన్ని అవకాశాలను ఉపయోగించుకుని అభివృద్ధి చేశాను. మరొకసారి అవకాశం కల్పించండి అంటూ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు ఓటర్ల అభ్యర్థించారు. ఆదివారంమండలంలోని తూర్పు తాళ్లు గ్రామంలో 27వ రోజు ప్రజా ఆశీర్వాద ప్రచార కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మత,ప్రాంత, వర్గ పార్టీ తారతమ్యం లేకుండా అన్ని వర్గాల వారికి అండగా ఉంటూ సంక్షేమ పథకాలు అందించామని మరలా అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నిస్వార్ధంగా రాజకీయం చేస్తూ...మళ్ళీ మీ అందరి ముందుకూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, నియోజకవర్గానికి చేస్తున్న సహకారం చూసి ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. నర్సాపురం మండలం తుర్పుతాళ్లు గ్రామంలో 34వ రోజు ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు.

## సిపిఐ అభ్యర్థి 'బండి' కి బీఫారం అందజేత



**ఏలూరు,మేజర్ న్యూస్:** మే 13 జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్ సిపిఎం ఆమ్ ఆద్మీ బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు కు పార్టీ ఎన్నికల గుర్తు కు సంబంధించి ఏ ఫారం బి ఫారం పత్రాలను సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అందజేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఎం యామిని జిల్లా నాయకులు కొండేటి బేబీ ఎం విజయ సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కే వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కినేని వనజ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపిని రాష్ట్రంలో బిజెపితో జతకట్టిన టిడిపి జనసేన ను రాష్ట్రాన్ని ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా అప్పులు పాలు చేసిన వైఎస్ఆర్ పార్టీని ఓడించాలనిపిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్,వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలను గమనించాలి

-ఎన్నికల వార్తలను కవర్ చేస్తున్నప్పుడు,అభ్యర్థుల నివేదిక,ఇంటర్వ్యూలలో సమతుల్యత ఉండేలా చూసుకోవాలి: పిసిఐ

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలో చెల్లింపు వార్తలపై జర్నలిస్టిక్ ప్రవర్తన యొక్క నిబంధనలను పాటించాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రింట్ మీడియాకు చేసిన సూచనలను ఆదివారం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ విడుదల చేశారు. ఏదైనా మీడియాలో (ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్) కనిపించే ఏదైనా వార్త నగదు లేదా వస్తువు విశ్లేషణ పరిగణనలోకి తీసుకుంటే" దానిని చెల్లింపు వార్తలను అని నిర్ధారించవచ్చు. కాబట్టి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎన్నికల సమయంలో పెయిడ్ న్యూస్ పబ్లికేషన్లకు దూరంగా ఉండటానికి ప్రింట్ మీడియాకు పలు మార్గదర్శకాలను రూపొందించింది. అభ్యర్ది ఇచ్చిన ప్రకటనలను వార్తాపత్రిక తప్పుగా అర్థం చేసుకోవడం గాని లేదా తప్పుగా కోట్ చేయడం కానీ చేయకూడదు. సంపాదకీయంలో కోట్ చేసిన ప్రకటనలు వాటి ద్వారా తెలియజేయడానికి ప్రయత్నిస్తున్న దాని యొక్క నిజమైన స్ఫూర్తిని ప్రదర్శించాలి. కుల ప్రాతిపదికన ఓటర్ల పేర్లను మరియు ఒక రాజకీయ పార్టీ అభ్యర్థి మద్దతుదారుల పేర్లను ఎక్కువగా సూచించే వార్తల కాలమ్లు, అటువంటి వార్తలను ప్రదర్శించే విధానం చెల్లింపు వార్తగా నిర్ధారిస్తాయి.ఇలాంటి కంటెంట్తో పోటీ వార్తాపత్రికలో ప్రచురించబడిన రాజకీయ వార్తలు, అటువంటి నివేదికలను చెల్లింపు వార్తలని గట్టిగా సూచిస్తున్నాయి. ఎన్నికల రోజులలో 2 వార్తాపత్రికలు ఒకే వార్తను యధాతథంగా ప్రచురించడం వల్ల అటువంటి వార్తలను పరిశీలన కోసం ప్రచురించినట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఒక పార్టీకి చెందిన అభ్యర్థికి అనుకూలంగా వార్తా అంశం లేదా ఫోటోగ్రాఫ్ ప్రదర్శించే విధానం అలాగే ఫలానా పార్టీకి అనుకూలంగా ఓటు వేయమని విజ్ఞప్తి చేయడం కూడా చెల్లింపు వార్తలను సూచిస్తుంది.ఎన్నికలలో ఇంకా నామినేషన్ దాఖలు చేయని అభ్యర్థి విజయాన్ని అంచనా వేయడం పెయిడ్ న్యూస్ని సూచిస్తుంది.సంబందిత వార్తాపత్రికలు ధృవీకరణ లేకుండా ఏ రాజకీయ పార్టీ విజయాన్ని అంచనా వేసే వార్తల సర్వేను ప్రచురించకూడదు.ఎన్నికల సమయంలో పోటీ చేసే అభ్యర్థిని అన్ని సద్గుణాలతో ప్రదర్శించి ఓటర్లను ప్రభావితం చేసే దానిని పెయిడ్ న్యూస్ లేదా చెల్లింపు వార్త అని అంటారని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఒక అభ్యర్థికి ప్రతికూలమైన అంశం, అదే సమయంలో ఇతర రాజకీయ పార్టీల అభ్యర్థి సానుకూల అంశం ఎటువంటి ఆధారం లేకుండా ప్రచురిస్తే అది చెల్లింపు వార్త అని స్పష్టంగా తెలుపుతుంది. ఎన్నికలపై వార్తలను కవర్ చేస్తున్నప్పుడు, వార్తాపత్రికలు అభ్యర్థుల నివేదిక ఇంటర్వ్యూలను ప్రచురించడంలో సమతూలత ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో,భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షరతులకు లోబడి, అభ్యర్థులు లేదా పార్టీల అవకాశాలను నిజాయితీగా అంచనా వేయడానికి వార్తాపత్రికలు స్వేచ్ఛగా ఉంటాయి, దాని ప్రచురణ స్థాపించబడనంత కాలం చెల్లింపు వార్తగా ఉండదు. అటువంటి ప్రచురణ కోసం పరిశీలన ఆమోదించబడింది. చలనచిత్ర తారలు హాజరైన ప్రచార సమావేశానికి సంబంధించిన వార్తా నివేదికలు చెల్లింపు వార్తగా పేర్కొనబడదు. రాబోయే ఎన్నికల సమయంలో పాటించాల్సిన చెల్లింపు వార్తలపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పై నిబంధనలను గమనించాలని ప్రింట్ మీడియాకు సూచించబడింది.

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి




**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్రానికి ద్రోహంచేసిన మతతత్వ బిజెపికూటమిని, నిరంకుశ వైసీపీని ఓడించాలని,ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించాలి సిపిఎం జిల్లాకార్యదర్శి రవి పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం పార్టీ జిల్లాకార్యాలయంనందు ఆ పార్టీనాయకులు సిపిఎం ఎన్నికల ప్రణాళికను విడుదల చేశారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న 18వ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అఖిలభారత కమిటీ ఇప్పటికే తన మేనిఫెస్టోను విడుదల చేసిందని తెలిపారు.రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ రూపొందించిన ఎన్నికల ప్రణాళికను జిల్లాలో ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. రాష్ట్రఅభివృద్ధికి ఏమాత్రం సహకరించని బిజెపితో పొత్తు పెట్టుకుని పోటీచేస్తున్న టిడిపి,జనసేన,బిజెపిలను ఓడించాలని నిరంకుశ వైసిపి ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలని సిపిఎం పిలుపునిస్తుందన్నారు ఇండియా ఫారం లోని సిపిఎం సీపీఐ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.మన రాష్ట్రానికి అన్యాయం చేయడమే కాకుండా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తుందన్నారు ఆర్ఎస్ఎస్ మనుధర్మశాస్త్రం ప్రకారం మతతత్వ రాజ్యాంగాన్ని తీసుకురావాలని బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లాకార్యదర్శిసభ్యులు డిఎన్విడి. ప్రసాద్,పి.కిషోర్, జిల్లాకమిటీ సభ్యులు కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగని వలసలు.. వైసీపీకి మరో షాక్

జనసేన కండువా కప్పుకున్న మోంజిపాడు సర్పంచ్ పెద్దబాబు తో సహా 20 కుటుంబాలు



**పెంటపాడు,మేజర్ న్యూస్:** పెంటపాడు మండలం మోంజిపాడు లో పల్లెపోరులో భాగంగా కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాసు, నేతలు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ క్రమంలో సర్పంచ్ మైలవరపు పెద్దబాబు, ఆయన సతీమణి స్వర్ణలత ఆదివారం వైసీపీకి రాజీనామా చేసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామాలను నిర్వీర్యం చేసిందని ఎన్నో ఆశలతో ప్రజలు పాలకులను ఎంచుకుంటే గ్రామంలో అభివృద్ధి లేకుండా గ్రామానికి కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను కూడా కాజేసీ ప్రజలకు మంచినీళ్లు అందించలేని పరిస్థితి తీసుకొచ్చింది అన్నారు. ఆ పార్టీలో ఉన్న నాయకులంతా ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నామని బాధను ఓర్చు ఇన్నాళ్లుఆపార్టీలో కొనసాగారన్నారు. రాష్ట్ర ప్రజల, గ్రామ ప్రజల అభీష్టం మేరకు వైసీపీ నాయకులంతా కూటమి వైపు చూస్తున్నారన్నారు. పెదబాబు తోపాటు ఎంపీటీసీ నంద్యాల వెంకన్న బాబు, వార్డు సభ్యులు అరుగళ్ల రామకృష్ణ సహా 20 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట గోపి,మారం వెంకటేశ్వరరావు,పై బోయిన రఘులతో పాటు నియోజకవర్గ నాయకులకు హాజరయ్యారు.

## భీమాకై వయోపరిమితిలి తొలగించడం హర్షనీయం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆరోగ్య భీమా పొందడానికి వయోపరిమితి తొలగించడం హర్షనీయమని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్దరాజు సత్యనారాయణరాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్లో బోటుక్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆరోగ్య బీమా పొందడానికి ఇప్పటివరకు ఉన్న 65 ఏళ్ల పరిమితిని తొలగించడం హర్షణీయమన్నారు. దీనివలన 65 ఏళ్లు పైబడినవారు కూడా ఆరోగ్య భీమా పొందే అవకాశం లభించిందన్నారు. క్యాన్సర్, గుండె, కిడ్నీ జబ్బులు, హెచ్ఐవి వంటి తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారు కూడా ఆరోగ్య బీమా పొందడానికి అవకాశం కల్పించడం భీమా రంగంలో ఒక విప్లమాత్మకమైన మార్పు అని అన్నారు. ఆరోగ్య భీమా తీసుకున్న తర్వాత 48 నెలల వెయిటింగ్ పీరియడ్ను 36 నెలలకు తగ్గించడం సంతోషదాయకమైనా వెయిటింగ్ పిరియడ్ను పూర్తిగా తొలగిస్తే రోగులకు ఎంతో మేలు చేస్తుందని సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రమణ మూర్తి, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు పెళ్ళాలంటూ మూర?ంగా మాట్లాడుతున్న జగన్

-నిప్పులు చెరిగిన పవన్ కళ్యాణ్



**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరంలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో జనసేనాని పవన్ కల్యాణ్ సీఎం జగన్ పై నిప్పులు చెరిగారు. 151 మంది ఎమ్మెల్యేలు, 30 మంది ఎంపీలను కలిగివున్న జగన్ వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.'ఏం జగన్... నోరు ఎలా ఉంది? మీ అర్ధాంగి భారతి గారిని పెళ్లాం అంటే నచ్చుతుందా? జగన్ పెళ్లాం భారతి గారు అంటే నీకు కోపం రాదా? మా వ్యక్తిగత జీవితాల గురించి నీ నోటికి ఏదొస్తే అది మాట్లాడతావా? నీకు బుద్ధుందా... ఏమాత్రం ఇంగిత జ్ఞానం ఉందా? నువ్వొక ముఖ్యమంత్రివేనా? అరే... ఎవరి వ్యక్తిగత జీవితాల్లో ఒడిదుడుకులు ఉండవు? అందరి సంసారాలు బాగున్నాయా? కుటుంబాలు అన్నాక గొడవలు ఉండవా? భార్యాభర్తల మధ్య సఖ్యత లేకపోతే విడిపోతారు... నా జీవితంలోంచి వెళ్లిపోయిన ఆడబిడ్డల గురించి మాట్లాడుతూ ముగ్గురు పెళ్లాలు ముగ్గురు పెళ్లాలు అంటావు... మూరు?డా...! దిగజారిపోయి మాట్లాడుతున్నావు...ఏం,ఒళ్లెలా ఉంది నీకు? భయపడతాం అనుకుంటున్నావా? జాగ్రత్తగా మాట్లాడు" అంటూ పవన్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.

## చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బి-ఫారమ్ అందుకున్న గోరంట్ల



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** ఆదివారం ఉండవల్లిలోని చంద్రబాబు నాయుడు నివాసం నందు రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి 10వ సారి పోటీచేయడానికిటీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునా యుడి చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ బి-ఫారమ్ తీసుకొవడం జరిగిందని గోరంట్ల బుచ్చయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.